## ఆర్ఎంపీ డాక్టర్‌పై చెప్పుతో దాడి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆర్ఎంపీ డాక్టర్ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారంటూ సదరు మహిళ డిచ్పల్లి వైద్యుడిపై చెప్పుతో దాడి చేసిన ఘటన కలకలం రేపుతుంది. తమ సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం నిజామాబాద్ గ్రామీణ ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పూలంగ్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు



నాణ్యమైన మెరుగైన వైద్యం అందించే విధంగా అందించే రాత్రింబవళ్లు తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకో వడంలో విఫలం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమం జరుగుతుండగా ఒక్కసారిగా ఓ మహిళ నిరసన కార్య క్రమంలో కి చొరబడి డిచ్పల్లి కి చెందిన అశోక్ కుమార్ అనే ఆర్ఎంపి వైద్యుడిపై చెప్పుతో దాడి చేసింది. ఈ సందర్భంగా మహిళ మాట్లాడుతూ వైద్యం కోసం వెళ్తే సదరు ఆర్ఎంపీ డాక్టర్ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అందుకే సదరు ఆర్ఎంపీ డాక్టర్ పై చెప్పుతో దాడికి దిగినట్లు తెలిపారు.

## దాడిని ఖండిస్తూ ధర్నా

మోర్తాడ్, బతుకమ్మ: మోర్తాడ్ లో ఇటీవలే ఒక వర్గంను టార్గెట్ చేస్తూ ఒక వర్గానికి చెందిన 40 మంది కలిసి ప్లాన్ ప్రకారం వాహనానికి బైక్ అడ్డం పెట్టి అడ్డుకొని ఇనుప రాడ్డుతో కర్రలతో ఒంటరిగా ఉన్న వ్యక్తిని నడి రోడ్డుపై దాడి చేసి చితకబాది అతని పై బుల్లెట్ బైక్‌ని నడిపించి కాలు విరగ కొట్టిన విష యం తెలిసిందే. ఈ దాడిని ఖండిస్తూ సోమవారం మోర్తాడ్ మండలంలోని జాతీయ రహదారిపై మో ర్తాడ్‌లోని అన్ని కుల సంఘాల సభ్యులు శాంతియు తంగా ధర్నా నిర్వహించారు. ఈ దాడికి పాల్పడ్డ వారి లో 40 మంది దాడి చేస్తే కేవలం ఆరు గురిపై



మాత్రమే పోలీసులు కేసు నమోదు చేయడం పోలీస్ యత్రాంగం నిర్లక్షానికి స్పష్టం అవుతుందని ఇది పూరి _గా రాజ్యాంగానికి వ్యతిరేకం, సిగ్గుచేటు విషయం అని తెలిపారు. కావున తక్షణమే బాధితునికి న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు కరువు

బతుకమ్మ, నాగిరెడ్డిపేట : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రతిష్టా త్మకంగా రాష్ట్ర రైతులతో వీడియో కాన్ఫెరెన్స్ యూనిట్ అనుసంధానం ద్వారా రైతులతో మాట్లాడే రైతు నేస్తం కార్యక్రమానికి నాగిరెడ్డి పేట మండల రైతు వేదికలలో రైతులు కరువ య్యారు. రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లకు అనుసంధానం చేయబడే ఈ కార్యక్రమాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రైతులతో ముఖ్య మంత్రి ముఖాముఖి గా మాట్లాడే వీడియో ప్రత్యక్ష ప్రసారం కార్యక్ర మాన్ని రైతులు వీక్షించడానికి మండ లంలోని మూడు రైతు వేదికలలో ఏర్పాట్లు చేశారు. కానీ వ్యవసాయ శాఖ అధికారులు మండల రైతులకు, ప్రజా ప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వకపో వడంతో రైతు వేదికలలో ముఖ్యమంత్రి ప్రసంగించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని వీక్షించడానికి ఒక్కో రైతు వేదికలో అధికారులతో కలిపి కేవలం 20 నుండి 25 మంది వరకు రైతులు మాత్రమే



ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వీడియో కాన్ఫరెన్స్ ప్రసంగాన్ని వీక్షిద్దామంటే తమకు వ్యవసాయ శాఖ అధికారులు ఎవరు కూడా సమాచారం అందించలేదని పలువురు రైతులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. దీనిని బట్టి చూస్తే మండల వ్యవసాయ అధికారుల పనితీరు ఎలా ఉందో చెప్పకనే చెప్పవచ్చని పలువురు రైతులు విమర్శిస్తున్నారు.

## కన్నతండ్రిని హతమార్చిన కూతురు

### నవీపేట్ మండలం ధర్మారం గ్రామంలో ఘటన

నిజామాబాద్ క్రైమ్, బతుకమ్మ : కన్న తండ్రిని కూతురు రోకలి బండతో కొట్టి చంపిన విషాదకర సంఘటన నవీపేట్ మండలం ధర్మారం గ్రామంలో చోటుచే సుకుంది. ధర్మారం గ్రామానికి చెందిన పల్లపు నరసయ్య(54) సోమ వారం మధ్యాహ్నం ఇంట్లో నిద్రిస్తుండగా కూతురు రోకలి బండతో కొట్ట డంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నవీ పేట్ ఎస్సై వినయ్ ధర్మారం గ్రామానికి చేరుకొని సంఘటనపై విచారణ చేపట్టారు. హత్యకు దారి తీసిన వివరాలు ఇంకా తెలియ రాలేదు.



## భార్య ఆత్మహత్య.. భర్తకు ఏడేళ్ల జైలు శిక్ష

కామారెడ్డి, బతుకమ్మ : భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటనలో భర్తకు ఏడేళ్ల శిక్ష విధిస్తూ న్యాయ స్థానం తీర్పునిచ్చినట్లు కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దేవుని పల్లి గ్రామానికి చెందిన గొల్ల భార్గవికి గాంధారి మండలం పెద్ద పోతంగల్ గ్రామానికి చెందిన ముక్కర శ్రీనివాస్ తో మూడేళ్ల క్రితం వివాహమైంది. పెళ్లయినప్పటి నుంచి భర్త, అత్త అదనపు కట్నం కోసం వేధించేవారు. ఈ విషయంలో పలుమార్లు పంచాయితీ చేసినప్పటికీ శ్రీనివాస్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. బాబు పుట్టిన తరువాత భార్గవిని అత్తగారింటికి పంపించారు. కానీ వేధింపులు మాత్రం ఆగలేదు. దీంతో భార్గవి విషం తాగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొన్ని రోజులకు మరణించింది. కేసు నమోదు చేసిన పోలీసులు భార్గవి మరణానికి కారణమైన భర్త శ్రీనివాస్, అత్త లక్ష్మీలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి శ్రీనివాస్ కు ఏడేళ్ల శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## అమిత్ షా సభ సన్నాహక సమావేశం

వేల్పూర్, బతుకమ్మ : పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూరుకు వస్తున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సభ విజయవంతానికి గాను సోమవారం మండల పార్టీ కార్యాలయం లో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మండల పార్టీ ప్రెసిడెంట్ బేల్ దారి నవీన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవానికి భారీ ఎత్తు రైతులను తరలించాలని, నాయకులు, కార్యకర్తలు అందరు హాజరువాళ్ళని కోరారు. ఈ కార్యక్రమం కానిస్టెన్సీ కన్వీనర్ మల్లన్న గారి మోహన్, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో రైతునేస్తం కార్యక్రమం

బతుకమ్మ, ఏర్గట్ల: ఏర్గట్ల మండల కేంద్రంలో రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్, డిసిసీ డెలికేట్ గడ్డం జీవన్ రెడ్డి, ఆడెం గంగ ప్రసాద్, రేండ్ల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి, ముస్కుమోహన్ రెడ్డి,బద్దం లింగారెడ్డి, రొక్కడ సంజీవ్, కూరాకుల బో గ్రన్న,ఏర్గట్ల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సబ్ కలెక్టర్ రెవెన్యూ సదస్సుల సమీక్ష

బతుకమ్మ, బోధన్: బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సోమవారం రోజున సాలూరా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి వచ్చిన వివిధ దరఖాస్తులను పరిశీలించారు. సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, దరఖాస్తులను మండల్ వారీగా వర్గీకరించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా భూవివాదాలు, మ్యూటేషన్లు, సర్టిఫికెట్లకు సంబంధించి వేగంగా స్పందించాలని ఆదేశించారు.



## తెలంగాణ ఆదర్శ కళాశాలలో 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణత

బతుకమ్మ, నాగిరెడ్డిపేట : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలలో మండల కేంద్రం గోపాల్ పేట్ తెలంగాణ ఆదర్శ జూనియర్ కళాశాలలో 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆరేటి రాంప్రసాద్ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలలో 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలలో 56 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 35 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయగా, 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ తెలిపారు.

## రైతులకు అవగాహన

మోర్తాడ్, బతుకమ్మ: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా నూతనంగా రైతు నేస్తం కార్యక్రమం క్రింద వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ని మంజూరు చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ తెలిపారు. రైతులకు నేరుగా వ్యవసాయానికి సంబంధించిన సలహాలు సూచనలు ఇవ్వడానికి, ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించి వారి యొక్క సందేహాలు నివృత్తి చేసుకోవడానికి రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేశారని పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం 3.00గంటలకు లాంచనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం రాజేంద్రనగర్ హైదరాబాద్ నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభోత్సవము చేయడం జరిగింది.



## మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

### రుద్రూర్ ఎస్సై సాయన్న

రుద్రూర్, బతుకమ్మ: మాదకద్ర వ్యాలతో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని రుద్రూర్ ఎస్సై సాయన్న సూచించారు. సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వద్ద మాదకద్రవ్యాల నిర్మూలనకై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయన్న, మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగంతో యువత జీవితం నాశనం అవుతుందని, వాటి బారిన పడవద్దన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంపై పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, పోలీస్ శాఖ దీనిపై నిఘా ఉంచిందన్నారు.



## ప్రజా వ్యతిరేక ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### మండల బీజేపీ ప్రెసిడెంట్ ఆరె రవీందర్

భీమ్ గల్, బతుకమ్మ : గత ఎన్నికల్లో తమ పార్టీ గెలుపు కోసం అలివి సాధ్యం కానీ హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తోందని, అట్టి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భీమ్ గల్ మండల బీజేపీ పార్టీ ప్రెసిడెంట్ ఆరె రవీందర్ అన్నారు. పార్టీ అధిష్టానం సూచన, కానిస్టెన్సీ పార్టీ ఇంచార్జ్ డాక్టర్. మల్లికార్జున్ రెడ్డి ఆదేశానుసారంను మండలంలోని బాచన్ పల్లి గ్రామంలో నిర్వహించిన గ్యారాసాల్ అమృతకాల్ అభియాన్ సంకల్ప సభ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలను ప్రజలకు ఇచ్చి వారి నట్టేట ముంచిందన్నారు. మోసపూరిత కాంగ్రెస్ పాలనను ఎండగట్టి, ప్రజల్లో బీజేపీ కేంద్రంలో చేసిన పనులను వివరించి, పార్టీని మరింత బలోపేతం చెయ్యాలన్నారు.ఈ సమావేశంలో మండల ఉపా ధ్యక్షులు భుఖ్య మోహన్,ప్రధాన కార్యదర్శి బిర్రు రామకృష్ణ, కార్యదర్శులు జి.రాజేష్,రజనీకాంత్, బద్ది సంజయ్, సీనియర్ నాయకులు మాదేడ్ల దేవిదాస్ శెట్టి లక్ష్మణ్,సిహెచ్ రాజేశ్వర్, మరియు మండల బీజేవై.ఎం నాయకులు శెట్టి ప్రేమ్చంద్ కొట్టాల అశోక్,నవతేజ్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు ప్రబారీలు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

